శ్రీ

స్కాందపురాణాంతర్గతమగు

కాళేశ్వరఖండము

గ్రంథకర్త:

ముదిగొండ వీరేశలింగశాస్త్రి

పబ్లిషర్సు:

చిన్నా మల్లయ్యగారి శంకరయ్య

వరంగల్.

1938

శ్రీ

స్కాందపురాణాంతర్గతమగు

కాళేశ్వర ఖండము

ఇది

సాహిత్య విద్యాప్రవీణ, విద్వాన్ ఇత్యాది బిరుదాంకితులగు
బ్రహ్మశ్రీ ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారిచే
ఆంధ్రీకరింపబడి

వరంగల్ వాస్తవ్యులును, శైవాగ్రగణ్యులును,
శ్రీ లోకారాధ్యులయిన కాళేశ్వరం రాజయారాధ్యులవారి
ప్రియశిష్యులును నగు
పిన్నా మల్లయ్యగారి శంకరయ్యగారి
ద్రవ్యసాహాయ్యమున

బెజవాడ:
ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రకటింపబడియె.

1938

శ్రీకాళేశ్వరముక్తీశ్వరాభ్యాం నమః

పీఠిక

శ్లో॥ శ్రీముక్తినాథ ముభయప్రద మాదిదేవం
కాళేశ్వరం చ కలిదోషహరం మహేశం
వందేహ మార్తజనశోకహరం దయాళుం
ఆయుర్యశోధనసుతాభయ ముక్తికామః.

భక్తాగ్రేసరులారా!

అనంతమహిమాసంపన్నములగు క్షేత్రములు ముక్తిదాయకములు. దివ్యక్షేత్రంబులఁ దపంబులొనర్చి ముముక్షువులు తమతమ మనోరథముల నొందుచుందురు. అట్టిక్షేత్రరాజంబులలో శివక్షేత్రమగు నీకాళేశ్వర మొకటి.

ఈ దివ్యక్షేత్రము కరీంనగరం జిల్లాలోని మంథెన గ్రామమునకు నాలుగామడల దూరమున గలదు. ఈ కాళేశ్వరము నానుకొనియే గోదావరి ప్రవహించుచుండును. ప్రణీత యనునది యీ గోదావరియందుకలిసి యిక్కడనుండియే తూర్పుగా ప్రవహించును. ప్రణీతాతీరములు రెండును, గోదావరీతీరములు రెండును, సంగమతీరములు రెండును కలిసిన ప్రదేశమగుటచేత ఆ గ్రామవాసులు "సంగమ తీర్థే షట్కోణమధ్యే" యని సంకల్పము చెప్పుదురు. ఇచ్చట గోదావరి వెడల్పు 3 మైళ్లు దాదాపుగ నుండును. అవతలి యొడ్డునుంచి యాంగ్లేయరాజ్యము ప్రారంభమగును. చాందా

జిల్లాలోని సిరివంచ తాలూకా యీ గ్రామమునకు అయిదు మైళ్ల దూరములో గలదు.

సంగమేశ్వరుడు

ప్రణీతా గోదావరీ సంగమస్థానమున సంగమేశ్వర దేవాలయముగలదు. ఇది యిపుడు శిథిలమైనను శివలింగము మాత్రముకలదు. సంగమస్నానానంతరము సంగమేశ్వరుని సందర్శించుకొనవలెను. ప్రణీతా గోదావరీనదీజలము నలుపు తెలుపువర్ణముగలిగి రెండుమైళ్లవరకు ప్రవహించుచు చూచువారికికన్నుల కింపునింపుచుండును. కాళేశ్వరయాత్ర చేయదలచినవారు సుమారు పదిమాసములు పడవమీదనే గోదావరి దాటవలసియుందురు. నది దగ్గరనుంచి గ్రామములోనికిరోడ్డు గలదు.

ముక్తీశ్వర దేవాలయము

సంగమేశ్వర దేవాలయమున కొక మైలుదూరమున గలదు. ఈదేవాలయమునందుగల శాసనమున దేవాలయము కట్టించిన తేది వగైరా విషయములుగలవు. ధ్వజస్తంభమున భైరవవిగ్రహముకలదు. ఎడమవైపున రెండున్నరగజముల పొడవును, అరగజము వెడల్పునుగల రాతిచేపగలదు.

కాళేశ్వరమని పేరేలవచ్చెను?

శ్రీశైల ద్రాక్షారామ కాళేశ్వరలింగమధ్యస్థితమగు దేశము త్రిలింగదేశము. తెలుగుదేశమని చరిత్రకారులు వ్రాయుచున్నారు. ఆంధ్రదేశమున కిది యొక హద్దు అగుటచేత కాళేశ్వరము మిక్కిలి పవిత్రమైనది. ఈ కా

శ్వరమని పేరుగలుగుట కీ గ్రంథమున నీక్రింది విధముగ కారణము నిరూపింప బడినది.

పూర్వకాలమున యమధర్మరాజు పాపాత్ములందరు తనను దూషించుచున్నారని విచారపడి స్వర్గలోకమువలె సర్వసుఖముల కాకరమైన యొకపట్టణమున తనపేరున విశ్వకర్మచే కట్టించి యీ క్షేత్రమునకు వచ్చువారెల్ల ముక్తులగునటుల నీశ్వరుని వలన వరంబు నొందెను. అదిమొదలు ముక్తీశ్వర దర్శనమువలననే యందరు ముక్తులగుచుండ యమలోకమునకు నవసరము లేకపోయెను.

అందువలన యముడు విచారపడి బ్రహ్మతోగూడ ముక్తీశ్వరుని వేడుకొనగా, శంకరుడు "నాపానవట్టముమీదనే నీపేరున లింగప్రతిష్ఠచేయుము. నిన్ను పూజింపక నన్ను పూజించిన వారికి ముక్తి నొసంగ" నని వరంబిచ్చెనట. కాళేశ్వరలింగముఖమున రెండురంధ్రములుగలవు. ఎంతటి యభిషేకముచేసినను ఆనీరెచటికి పోవునో యెవరికి తెలియదు. చిత్రగుప్తుడు, యమకోణము, ఉక్కుస్తంభము, యమకుండమున నరకబాధల ననుభవించుపాపాత్ములు మొదలగు విగ్రహములు కలవు. ఇచ్చటి యమకోణము దూరినవారికి యమబాధలు గలుగనేరవట! కాళుడుతపస్సుచేసి యీశ్వరుని ప్రతిష్ఠించుటచేత కాళేశ్వరమను పేరుగల్గినది.

కాశీనగరముకంటె కాళేశ్వరము వరిముల్లు వాసి యెక్కువ? అని యాక్షేత్రవాసులు చెప్పుదురు.

శ్లో॥ యవాధిక: కుతో౽హేతో: కాశ్యా:కాళేశ్వరో భవత్॥

అని శౌనకాదిమహర్షులు సూతులవారి నడిగినట్లు నిందుగలదు. దానికిసమాధాన మిటులచెప్పబడినది.

జయవిజయులను నిరువురుభక్తులు కాశికన్న కాళేశ్వర మెక్కువ యనియు కాదనియు తగాదా బెట్టుకొని సూర్యుని చెంతకేగ నాతడు త్రాసులో రెంటినితూచగా కాళేశ్వరమే వరిముల్లువాసి మెక్కువయుండెనట! ఆకారణమున జయుడు తలవంచుకొనెనట! సుమారు రెండుగజముల పొడవుగల జయ విజయ విగ్రహములిప్పటికిని సవ్యాపసవ్యములందు గలవు. కాశీనుంచి నందివాహనముమీద విశ్వేశ్వరుడు వచ్చిన గుర్తులు కలవు.

దే వ త లు

ఇతరములగునవి యెన్నియోగలవు. ముక్తీశ్వరునిభార్య అన్నపూర్ణ యనియు కాళేశ్వరునిభార్య సదాపూర్ణ లేక శ్యామలయనియు పిల్చుదురు. ముక్తీశ్వరునకు దక్షిణభాగమున బ్రహ్మ, సరస్వతి, వెంకటేశ్వరులును - ఉత్తరభాగమున బాల రాజేశ్వర, సురాభాండేశ్వర,నీలకంఠేశ్వరులును - ఈశాన్యమున సనకసనందనమునులు, మంగళగౌరి (మాసోపవాసిని) యును ఆగ్నేయమున సిద్ధేశ్వరుడును-తూర్పున ఢుండిదండపాణి,బిందు మాధవుడు, కాలభైరవ విగ్రహములును కలవు. కొంచెము దూరములో గాయత్రీ దేవాలయము గలదు.

పాషాణపేటికా విభూతిప్రశంస

ముక్తీశ్వరునకు రెండుక్రోసుల దూరమున ఆదిముక్తీశ్వరుడు గలడు. ఈ యాదిముక్తీశ్వరునిభార్య శుభానంద. ఈ ప్రదేశమునందు ఎఱ్ఱని వర్ణముగలిగి గుండ్రముగను పలకలుగను నుండు రాళ్లలోనుంచి విభూతివచ్చును. కాళేశ్వరవాసులు యీరాళ్లను భూమిలోనుంచి త్రవ్వి పగులగొట్టి అందులోని విభూతి యాత్రికుల కొసంగుదురు. ఈవిభూతి రెండుఫర్లాంగుల లెక్క ఆదిముక్తీశ్వరునిచుట్టును గలదు. దైవమందు విశ్వాసములేనివారు నేటికినిదీనినిపరీక్ష చేయవచ్చును. ఈవిభూతిచరిత్ర ౧౧ వ యధ్యాయము నందుగలదు.

కాళేశ్వరయాత్రాఫలము.

శ్లో॥ కాళేశ్వరనివాసోవా కాళేశ్వరనిరీక్షణం
కాళేశ్వరస్య స్మరణం సర్వపాపప్రణాశనం. ౨౮

కాళేశ్వరమందుండినను, స్మరించినను, చూచినను, జ్ఞానాజ్ఞానజనితములై మనోవాక్కాయజములైన సర్వపాపంబులు నశించి దీర్ఘాయురారోగ్యైశ్వర్య పుత్రపౌత్రాభి వృద్ధిగలిగి దేహాంతంబున ముక్తీశ్వరకృపవలన ముక్తిగలుగునని కాళేశ్వరయాత్రాఫలము చెప్పబడినది.

గ్రంథపరిచయము

అక్షయనామ సంవత్సరమున కోమరవెల్లి సాంబయ్యాయను నొకభక్తాగ్రేసరుని ప్రోత్సాహమున సకుటుంబముగ మేము కాళేశ్వరము వెళ్ళితిమి. అప్పు డచ్చటి బ్రాహ్మణోత్తములు

మాదుగల జగ్గయ్యగారు, రామగుండం పెదకిష్ణయ్య చిన
కిష్ణయ్యగార్లు, భాగవతుల శివరామయ్య, నల్లగొండ నరసిం
హయ్య, కొమ్మెర రాజన్న, రేగుళ్ల పాపయ్య యను
వారు యీకాళేశ్వరఖండము ప్రాతప్రతి నాకొసంగి దీనికి
తెలుగు వివరణమువ్రాసి ముద్రించవలసినదని కోరియుండిరి.
అందుకు నే నంగీకరించి ముద్రింపించుటకు ద్రవ్యమొసంగు
దాతలెవరని విచారించుచుండ, ఆముక్తీశ్వరుడు పిన్నాశంకరయ్య
యను భక్తుని హృదయంబున ప్రవేశించి దీనికగు ధనమంతయు
నొసంగుదుననియు, అది త్వరలో వ్రాసి ముద్రించవలసినదిగా
నన్ను ప్రార్థించెను. అందుపైన నే నీగ్రంథమును వ్రాసితిని.
ఇట్టి యుత్తమగ్రంథమునకు ద్రవ్యసాహాయ్య మొనర్చిన భక్తుని
జీవితచరిత్రముగూడ సంగ్రహముగానుండుట గ్రంథమున్నంత
వరకు, కీర్తిప్రదమగుటచేతను, ఇతరులకు మార్గదర్శకమగుట
చేతను నిందు బొందుపరచుచున్నాడ.

ఈ కాళేశ్వరఖండమను గ్రంథమును ముద్రించుటకు
ద్రవ్యమొసంగిన భక్తాగ్రేసరుడు పిన్నా శంకరయ్య. ఈతని
గోత్రము పెండ్లికులగోత్రము. తాతపేరు బలరామయ్య. తండ్రి
పేరు మల్లయ్య. తల్లిపేరు రాజలక్ష్మి. పిన్నాశంకరయ్య శివభ
క్తిగల వాడగుటయె గాక శ్రీమంతుడు. ఈతని భార్య
మల్లమ్మ. ఈమె గుణవతి యగుటయేగాక పతిభక్తిగల
యుత్తమురాలు. పిన్నాశంకరయ్యకు కాశయ్య, రాజలింగం అను
నిరువురు కుమారులును, కమలాంబ, వజ్రమ్మయను నిరువురు
కుమార్తెలు గలరు. నాగబండి కట్టమల్లయ్య తృతీయ పుత్రిక

రామచంద్రిం
ు దుర్గాంబను కాశయ్యకును- రాయని
ార్తె అనసూయను రాజలింగమునకును యిచ్చి వివాహము
ు. పిన్నాశంకరయ్య సోదరుడు లచ్చయ్య. అతనికి మల్లయ్య
ు నొక కుమారుడు గలడు. ఇటుల పిన్నా శంకరయ్య
ానవంతుడై, ఐశ్వర్యవంతుడై యుండుటయేకాక, గురు
గలవాడగుటచే గురువుగారి ప్రతిబింబమును యీపుస్తక
ందు వేయించి ప్రకటించెను.

పిన్నాశంకరయ్య గురువులు ఆరాధ్యులు, మల్లికార్జున
ులు, గౌతమ గోత్రజులు, శ్రౌతకర్మానుష్ఠాన పరాయ
ునగు కాళేశ్వరం రాజయారాధ్యులవారు. వీరి పూర్వులు
ళేశ్వర వాసులగుటచే వీరింటిపేరు కాళేశ్వరమువారని వచ్చి
వీరతి శాంతులు- దాతలు- పంచాక్షరీ మంత్రోపాసన
ుగుటయే గాక దేవీపూజా పరతంత్రులు. అన్నప్రదాన
తులు. ఇట్టి యుత్తములగు గురువులు గలిగి ధర్మపరతం
ుడై యుండు పిన్నా శంకరయ్య వంశవృక్షము నీ క్రింద
హరించుచున్నాడ.

శ్రీకాళేశ్వరముక్తేశ్వరాభ్యాంనమః

కాళేశ్వరఖండప్రారంభః

శ్లో॥ శ్రీసుందరాభ్యాం సకుమారకాభ్యాం
సమాతృకాభ్యాం సగణేశ్వరాభ్యాం
సపాలకాభ్యాం చ సభైరవాభ్యాం
సర్వేశ్వరాభ్యాం సతతం నమామి.

తా॥ శ్రీమంతులై కుమారగణేశ్వర మాతృకాభైరవుల తోడగూడి జగత్పరిపాలకులయియుండు పార్వతీపరమేశ్వరులను నమస్కరించుచున్నాను.

గురుస్తుతి

శ్లో॥ జ్ఞానచక్షుస్సదాస్మాకం ఉన్మీలయతు స్వాత్మని
యత్ప్రసిద్ధాంజనాయంతే గురుపాదాబ్జరేణవః.
సదాశివసమారంభాం శ్రీకంఠారాధ్యమధ్యమాం
అస్మదాచార్యపర్యంతాం వందే గురుపరంపరాం.

కథాప్రారంభః

శ్లో॥ నైమిశాఖ్యే మహారణ్యే నానాతీర్థోపశోభితే
అస్తి దివ్యం శివక్షేత్రం తత్ర తాపసపుంగవాః.
ఆరేభిరే మహోత్కృష్టం సత్రం ద్వాదశవార్షికం
యదృచ్ఛయాగతం సూతం నత్వాసంపూజ్య తేఽబ్రువన్.

తా॥ పలువిధములగు తీర్థరాజములచే నొప్పారుచున్న నైమిశారణ్యమున దివ్యమైన యొకగొప్పశివక్షేత్రము కలదు. అందు శౌనకాదిమహర్షులు 12సంవత్సరముల పరిమితిగల సత్రయాగమనునొకయజ్ఞము నారంభించి చేయుచుండిరి. అచ్చటికి సూతులవారు విచ్చేయగా నతని నమస్కరించి పూజించి యొక విషయమునుగూర్చి ప్రశ్నించిరి.

శౌనకఉవాచ॥ వదసూత మహాభాగ! సర్వవిద్యావిశారద!
స్కాందే కాశ్యాదితీర్థానాం మహాత్మ్య మవదః పురా. ౩
యదాధికః కుతో హేతోః కాశ్యాః కాళేశ్వరోఽభవత్
సంశయోఽస్తి మహానత్ర బ్రూహ్యస్మాకం తదేవ హి. ౪

తా॥ సర్వశాస్త్రములమర్మమును గుర్తెఱిగిన ఓసూత మహర్షీ! తొల్లిస్కాందపురాణమునందలి కాశ్యాదిక్షేత్రముల మహిమను చెప్పితిరి. కాశీనగరమునకన్న కాళేశ్వరము వరిముల్లు వాసియెక్కుడయని యందురు. అందుకుఁ గారణమేమి! ఈవిషయమై మామనస్సున సందియముగలదు. దానిని మాకిపుడు తాముచెప్పి మాసంశయముల విడదీయుడు, అని శౌనకాదులు పలికిరి.

సూతఉవాచ॥

ఋషీణా మగ్రగణ్యేన గౌతమేన మహాత్మనా
సర్వేషాం ముక్తిసిద్ధ్యర్థ మానీతా గౌతమీ హరాత్. ౫
గౌతమీ యామ్యదిగ్భాగే యమస్యాస్తి మహాపురీ
తత్ర కుండం సురోరత్న మస్తిపాపప్రణాశనం. ౬

తస్యైశాన్యే ముక్తినాథో గౌతమీప్రీతయే హరః
ఆవిరాసీజ్జగన్నాథ స్సర్వేషాం ముక్తయే, విభుః. ౭
తదాప్రభృత్యేవ పురీ యామ్యకాశ్య భిధోభవత్
కాళేశ్వరే మహాక్షేత్రే తీర్థరాజే సుపావనే ౮
సర్వకామప్రద స్తస్మిన్ జ్యోతిర్లింగో బభూవహ॥

తా॥ ఓ శౌనకాది మునీంద్రులారా! సర్వజనులకుముక్తి గలుగుటకై మునిశ్రేష్ఠుడును మహాత్ముడును నగు గౌతమ మహర్షి శివునిగూర్చి తపస్సుచేసి గోదావరిని యాతనివలన తీసికొని వచ్చినాడు. గోదావరీ దక్షిణ భాగమున యమధర్మరాజు పట్టణము గలదు. అచ్చట సర్వపాపముల నశింపజేయు నొకగుండము గలదు. దానికి ఈశానభాగమున శివుడు గౌతమీప్రీతికొరకై ముక్తీశ్వరక్షేత్రమున యావిర్భవించెను. అదిమొదలీ యముని నగరమునకు దక్షిణకాశియనియు కాళేశ్వరమనియు పేర్లుగలిగినవి. ముక్తీశ్వరుడు సర్వకామప్రదుడై జ్యోతిర్లింగాకారమున ప్రకాశించుచున్నాడు.

శ్లో॥ తస్య దర్శనమాత్రేణ భవేన్ముక్తి ర్నసంశయః॥
ముక్తీశః పరమో దేవః పార్వత్యా సహితోవిభుః॥ ౯
భూతానాం దర్శనాదేవ ముక్తిలక్ష్మీం దదాత్యజః॥ ౧౦
మృతానాం సర్వజంతూనాం కాశ్యాం విశ్వేశ్వరోయథా।
కాళేశ్వరేఽపివసతాం ముక్తిం దద్యాన్మహేశ్వరః॥ ౧౧

తా॥ ముక్తీశ్వర దర్శనమువలననే ముక్తి కలుగును. కాశీనగరమున చనిపోయిన సర్వజంతువులకు విశ్వేశ్వరుడు

ముక్తి నొసంగినటుల కాళేశ్వరమునవసించు సర్వప్రాణులకు ముక్తీశ్వరుడు ముక్తినొసంగును.

శ్లో॥ వక్తుం క్షేత్రస్య మాహాత్మ్యం బ్రహ్మణోపి నశక్యతే
ఉత్తుంగఫలలోభేన వామనస్తు యథా భవేత్. ౧
తథైవాహం గమిష్యామి హాస్యతామస్తి మేగతిః.

తా॥ ఈ క్షేత్రమహిమను బ్రహ్మదేవుడును వచింప జాలడు. పొట్టివాడు తనకందని ఫలములకు చేసాచి పరిహాస పాత్రుడైనటుల నేనును పరిహాసపాత్రుడ నగుదునేమోయని భయము గలదు. అయినను నాకు వచింప నొకదారి గలదు.

శ్లో॥ అత శ్శివం మహాత్మానం నమస్కృత్య వదామ్యహం. ౧౩
ముక్తినాథః కథం భో! ధి క్వాహం మందమతిః కథం
న తత్ర పరమాణుః కిం యత్ర మజ్జతి పర్వతః. ౧౪
నీచం కరోతి రాజానం వరాకం శాంతిపారగం
యత్కృపా త మహం వందే జగన్మోహన విగ్రహం. ౧౫
సకృదేవ ప్రపన్నాయ భూతేభ్యశ్చ భయంభిదే
శంకరాయ నమస్కుర్వ్యా మనోవాక్కాయకర్మభిః. ౧౬
అంశభాఙ్ముక్తికాంతాయ యోజపేత్తత్ప్రభావతః
సఏవ శాస్త్రజాలజ్ఞః వేదసారజ్ఞ ఏవహి. ౧౭

తా॥ శివుని నమస్కరించి చెప్పుదును ముక్తీశ్వరు డెక్కడ? మూఢుడనగు నేనెక్కడ? పర్వత పరమాణువులకు గల భేదము గలదు? ఏ మహాత్ముని కృపవలన గొప్పవాడు నీచుడుగను, నీచుడు ప్రభువుగను నగునో త్రికరణశుద్ధిగ

ాభూతనాయకుని నమస్కరించు జనుడు ముక్తీశ్వరాంశను
ొందును. అట్టివాడే వేదసారమును గుర్తెరింగిన వాడు.

శ్లో॥ మృషావచో యత్ర నగీయతే కదా
యదాసినోక్తంచ నరో మృషా భవేత్
తదేవ సత్యం సుఖదంచ మోక్షదం
శ్రీముక్తినాథస్తు యత్రానుగీయతే. ౧౮
కాళేశ్వరకథాతీర్థా న్నాన్యతీర్థోఽస్తి పావనః
పదేపదే ముక్తినాథః ప్రోక్తస్తిష్ఠతి పావనః. ౧౯
కాళేశ్వరకథాతీర్థే సర్వతీర్థఫలాధికే
సమాసీనా మహాపుణ్యా భవంత్యేవహి మోక్షదాః. ౨౦

తా॥ ఏపురంబున అసత్యవాక్కులు వినబడవో, ఎచ్చట
నుల వచనములు సత్యములయి మోక్షసుఖముల నొసంగునో
దియంతయు ముక్తీశ్వరుని నామస్మరణముచే గలుగు
మన్నది. ఇట్టి ముక్తీశ్వరుని చరిత్రచే విలసిల్లు కాళేశ్వరకథ
ంటే పవిత్రమగు తీర్థము లేదు. ఈకథను వినువారు మహా
పుణ్యాత్ములు సుమీ.

శ్లో॥ శృణుధ్వం మునయస్సర్వే గుహ్యాద్గుహ్యతరం మహత్
ప్రాతస్నానం ప్రకుర్వంతః పఠంతు ప్రతివాసరం. ౨౧
ముక్తినాథకథాక్రాంతం ఖండం కాళేశ్వరస్యచ
జానంతు కామదం నృణాం స్మరణాదేవ ముక్తిదం. ౨౨

తా॥ మునీంద్రులారా! అతిరహస్యమై ముక్తీశ్వరుని
థాప్రకాశితమై మానవులకు స్మరించుటవలననే ముక్తిని
ోరికలను నొసంగు ముక్తీశ్వరుని పావనచరిత్రముతో బ్రకా

సించుచున్న నీ కాళేశ్వరఖండమును ప్రాతస్స్నానముచేసి ప్ర
రోజును పఠించుడు.

శ్లో॥ హరం శక్తిసహాయంచ చంద్రభాస్కర లోచనం
క్షణమేవం శివం ధ్యాత్వా కథాం వచ్మి మనోహరాం
కాళేశ్వర నివాసోవా కాళేశ్వర నిరీక్షణం
కాళేశ్వరస్య స్మరణం సర్వపాప ప్రణాశనం
వాఙ్మనః కాయజం పాపం జ్ఞానతోఽ జ్ఞానతః కృతం
స్మరణాచ్చ లయం యాతి ముక్తీశస్య మహాత్మనః
ఉపపాతకయుక్తో వా మహాపాపయుతోపివా
దర్శనా న్ముక్తినాథస్య ముక్తింగచ్ఛేన్న సంశయః

తా॥ ఉమాసహాయుడును, త్రిలోచనుఁడును నగు శివు
ధ్యానించి యీకథ వచింపుదును. కాళేశ్వరమందు నివసించినన
కాళేశ్వరుని చూచినను, కాళేశ్వరుని స్మరించినను స
పాపములు నశించును. వాక్కుచేగాని, మనస్సుచేగాని, శరీ
ముచేగాని, జ్ఞానమువలనగాని, అజ్ఞానమువలనగాని, చేయబడి
పాపములన్నియు ముక్తీశ్వరుని స్మరించుటవలననే నశించున
మహాపాపములైనను ఉపపాతకములైనను ముక్తీశ్వరు
దర్శించుటవలననే విడిపోవును. సంశయములేదు.

శ్లో॥ ముక్తిదోయం ముక్తినాథః కిమాశ్చర్యం మునీశ్వరాః,
తద్భక్త భక్తి శ్రవణా ద్భుక్తి ముక్తి ప్రదాయకః
పాపరాశి రనంతోపి సర్వజన్మార్జితః క్షణాత్
స్మరణా న్ముక్తినాథస్య దహ్యతే నాత్రసంశయః.

తా॥ ముక్తీశ్వరుడని పేరు పెట్టుకొనినపుడు ముక్తిని

నంగుటలో నాశ్చర్యమేమి? అనేకజన్మార్జితమై, యనంతమై యున్న పాపరాశియంతయు ముక్తీశ్వరస్మరణతో నశించును.

శ్లో॥ సంసారతారణోపాయౌ కాశీకాళేశ్వరావుభౌ
సర్వలోకేషు విఖ్యాతౌ తీర్థరాజౌ సుపావనౌ. ౨౯
అహో కాశ్యాం మహచ్చిత్రం నృణాం జన్మ పునర్నహి
యద్యస్తిచే చ్ఛశిర్మాళౌ శరీరే రజితప్రభా. ౩౦
అహో కాళేశ్వరే చిత్రం నజీవో నశివాకృతిః
దర్శనా న్ముక్తినాథస్య భవత్యానందరూపభాక్. ౩౧

తా॥ సంసారమునుండి తరించుటకు కాశియు-కాళేశ్వరము నను రెండుక్షేత్రములు ప్రసిద్ధములే; కాని, కాశీయందు మరణించినవారికే జన్మలేదు. అందును నొకవేళయున్నచో భస్మచేనలంకరింపఁబడి చంద్రకళను ధరించిన శివస్వరూపమగుజన్మనొందును. ఇఁక కాళేశ్వరమందో? ముక్తీశ్వర దర్శనస్మరణములవలననే జన్మలేదు. అందును జీవుడు శివస్వరూపమునొందక, ఆనందస్వరూపము నొంది యైక్యము చెందును.

శ్లో॥ అహో తీర్థేఽస్తి వాణిజ్యం కాళేశపురవాసినాం
ఏకః పంచత్వ మాసాద్య పూర్ణానందచిదేకరాట్. ౩౨
సంగమజలసారో వా దక్షిణకాశీప్రభుప్రతాపో వా
త్యజతిహి యశ్చ శరీరంస భజతి పరమానందాత్మకంరూపం.
నేశిరే కేపి మాహాత్మ్యం వర్ణితుం మునిసత్తమాః
అష్టమూర్తి స్తీర్థరాజం చక్రే శంభు ర్దయాపరః. ౩౪

తా॥ కాళేశ్వరపురవాసుల బేరము సుఖముగానున్నది. ఏలయన ఒకటినొసగి యయిదింటిని సంపాదించి పూర్ణానంద

మునుపొందుచున్నారు. అనగా తమదేహమును వీడి బ్ర
నందరూపమును బొందుచున్నారనిభావము. సంగమతీర్థ
వమో? కాళేశ్వరునిమహిమావిశేషమో? కాని, ఆ క్షేత్ర
శరీరమునువిడిచినజనుడు బ్రహ్మానందస్వరూపమొందుచున్నా
అష్టమూర్తియు దయామయుడునగు శంకరుడే తీర్థరా
నీక్షేత్రమునొసగ్గినాడు. ఎవరును దీనిమహిమ వచింప సమ
కారు.

శ్లో॥ అధారాయ ధరాఽభవత్తనుభృతామాప్యాయనాయో
పాకాయాగ్ని రుదీరణాయ పవన శ్ఛబ్దాదనాయాంబర
ఆహ్లాదాయ సుధాకరః సువిశదాలోకాయ భానుస్వయ
సాక్షా దధ్వరకృత్యఏవ జగతాం భూయా ద్విభూత్యైన

తా॥ ఏమహాత్ముడు ప్రాణులు నివసించుటకై భూ
దప్పితీర్చుటకు ఉదకము, పాకమునకై అగ్నిగను, జీవించుట
మాటలాడుటకై వాయువు, శబ్దములుండుటకు నాకాశవ
సంతోషమునకై సుధాకరుడు, వెల్తురుకై సూర్యుడు, అధ్వ
కృత్యము నిర్వహించుటకు సోమయాజియును నయి అష్టమూ
స్వరూపమున జగంబును సంరక్షించుచున్నాడో? అట్టిలోకో
కారమహిమశాలియగు సర్వేశ్వరునికి నమస్కారము.

ఇతి శ్రీస్కాందే మహాపురాణే సనత్కుమార సంహితా
యాముపరిభాగే కాళేశ్వరఖండే ప్రథమోధ్యాయ
స్సమాప్తః.

స్కాంద మహాపురాణాంతర్గతమైన సనత్కుమార సంహిత
యందు నుత్తరభాగంబునగల కాళేశ్వరఖండము
నందు ప్రథమాధ్యాయము ముగిసెను.

ద్వితీయాధ్యాయ ప్రారంభః-

ఋషయ ఊచుః = ఋషులు సూతు నిటులనడిగిరి.

శ్లో॥ కిమర్థం ధర్మరాజేన భూలోకే నిర్మితా పురీ
కింకారణ మభూ దేనో ర్హత్యా గౌతమవేధసః. ౧
త్యక్త్వా కాంతం మహాపుణ్యాం కైలాసం తు మనోహరం
కిమర్థ మకరో చ్ఛంభుః నివాసం గౌతమీతటే. ౨
అతః ఖండం ముక్తిపతేః పావనం మహ దద్భుతం
నృణాం సంసారమగ్నానాం తారకంవక్తుమర్హసి. ౩

తా॥ ధర్మరాజు భూలోకమున పట్టణ మెందుకు కట్టించెను ? గౌతమమహర్షికి గోహత్యాపాప మేల వచ్చెను? శంకరుడు మహాపుణ్యస్థానము మనోహరమునగు కైలాసమును విడిచి గౌతమీతీరమున నేకారణమున నివసించెను ? సంసార మగ్నులనుఁ దరింపజేయు పవిత్రమగునా ముక్తీశ్వరఖండమును మాకు విన్పింపుము.

సూత ఉవాచ=సూతులవారిటుల చెప్పదొడగిరి.

శ్లో॥ తచ్ఛ్రుత్వా మునివాక్యంతు సోమసూర్యాగ్ని సన్నిభః
ప్రత్యువాచ మహాతేజాః సూత స్మృతివిశారదః, ౪

తా॥ ఆ మునీంద్రుల వచనము నాలించి తేజశ్శాలియు, స్మృతివిశారదుఁడు నగు సూతుఁ డిటుల వచించెను.

శ్లో॥ కదాచి త్పురుహూతేన భాషితుం ప్రియయా యమః
తత్ర వైభవ మాలోక్య చింతావ్యాకులమానసః. ౫

మమ లోకే వసంతో యే శపంతే మాం జనాశ్చ తే
శివలోకం మహాపుణ్యం సర్వసౌఖ్యప్రదాయకం ౬
మమ లోకంచ స్వర్లోకం త్యక్త్వా గంచ్ఛతు మానవాః
ఇతి సంస్మృత్య కృపయా విశ్వకర్మాణ మబ్రవీత్॥ ౭

తా॥ పూర్వమొకప్పుడు యమధర్మరాజు ఇంద్రునితో మాటలాడుటకు స్వర్గలోకమునకు వెళ్లి అచటి వైభవమును చూచి విచారపడి నాలోకముననున్న జనులు నన్ను తిట్టుచున్నారు. సర్వసౌఖ్యములనొసంగు శివలోకమునుగూర్చియే! మానవులెల్లరు జనుదురుగాక, నాలోకమును స్వర్గమును విడిచి జనులు సుఖములనొందునటుల నొకపురమును కట్టవలయునని తలంచి విశ్వకర్మతో నిటుల బలికెను.

శ్లో॥ విశ్వకర్మ న్మర్త్యలోకే పురీం కురు యథామతి
తథేతి చక్రే స పునః పురీం లోకైకసుందరీం॥ ౮
సురపాదపసంయుక్తాం మణిప్రాకారసంకులాం
నానారత్నమయైర్దివ్యై ర్గృహముఖ్యై స్సుశోభితాం॥ ౯
సర్వలక్షణసంపన్నైః పురుషైశ్చవిరాజితాం
స్వర్గలోకే యథా దేవా మోదంతే నగరే ప్రజాః॥ ౧౦
ఏవంవిధాంచ నిర్మాయ తత్ప్రకుండం చకార సః

తా॥ ఓ విశ్వకర్మా! మర్త్యలోకమున నీమనస్సునకు వచ్చినటుల నొకపురమును నిర్మింపుమని యమధర్మరాజు చెప్పినంతనే యాతడు కల్పవృక్షములతోడను, మణిప్రాకారములు గలిగి రత్నమయములగుదివ్యగృహములతోడను సర్వలక్షణసంపన్నులగుపురుషులతోడను విరాజిల్లు నొకపురమునునిర్మించెను.

అందలిమానవులు స్వర్గమున దేవతలుసమస్తభోగముల ననుభ
వించునటుల సకలసౌఖ్యములబొంది సంతసించుచుందురు.

శ్లో॥ రత్నసోపానసంయుక్త మగాధజలశోభితం॥ ౧౧
ఉత్ఫుల్లాంబుజకల్హారకుముదోత్పలమండితం
హంసకారండవాకీర్ణం క్రౌంచనాదోపశోభితం. ౧౨
జలకుక్కుటకోయష్టిచక్రవాకాదిసంకులం
నానాఫల నగాకీర్ణం నానాపుష్పలతావృతం. ౧౩
మత్స్యకచ్ఛపసంచార చలత్పద్మసువాసితం
ఏతాదృశంచనిర్మాయ ధర్మరాజాయచార్పయత్॥

తా॥ ఆనగరమునందు విశ్వకర్మ యొకకుండమును
త్రవ్వించెను. అది రత్నసోపానములతోడను, అంతులేని జల
ములతోడను, వికసించిన కమలములు కలువలు గలిగి హం
సలు చక్రవాకములు మొదలగు విహంగములధ్వనులచేతను,
ఫలసంపన్నములయిన వృక్షలతాదులతోడను ప్రకాశించు
చుండును. అట్టికుండమును, పట్టణమును నిర్మించి విశ్వకర్మ
యమధర్మరాజునకు నొసంగెను.

శ్లో॥ ధర్మరాజోపి సంవీక్ష్య కుండం నగరమధ్యగం
మణికర్ణికాఫలంస్మృత్వా బభూవ స విచారవాన్॥ ౧౪
అస్యాపి కుండరత్నస్య తీర్థరాజేషు యత్ఫలం
కరిష్యామీతి శుభదం తత్ఫలంశివలోకదం॥ ౧౫
ఇతిసంచింత్య మనసాతపశ్చక్రేసుదారుణం

తా॥ ధర్మరాజు యానగరమధ్యమందున్నకుండమును

జూచి సంతసించి మణికర్ణికాఫలమాకుండమునకు గలుగుటయే గాక, సర్వతీర్థములందెంతటిఫలము గలుగునో అంతటిఫలము దీనియందు స్నానమాత్రముతోడనే గలుగుటకై శంకరుని గూర్చి గొప్ప తపస్సు చేసెను.

శ్లో॥ తతః ప్రసన్నో భగవాన్ సర్వభూతదయాపరః. ౧౭
ఉత్తిష్ఠోత్తిష్ఠ భద్రం తే ఫలితం తే తపో మహత్
య ముద్దిశ్య స్థితోసి త్వం త త్తథైవ భవిష్యతి. ౧౮
అపరా మణికర్ణీ చ పుత్రపౌత్రప్రదాయినీ
సర్వపాపప్రశమనీ పద్మకల్హారమండితా. ౧౯
ద్విజసన్నాదసంయుక్తా నానావృక్షసుశోభితా
సంగమేశ్వరసేవార్థం భవేచ్చ రవినందన. ౨౦
ఇతిదత్వా వరం తస్మై దేవదేవో మహేశ్వరః
ఆదిముక్తీశ్వరో భూత్వా తస్థౌ కుండస్య పశ్చిమే. ౨౧

తా॥ శివుండు ప్రసన్నుఁడై ధర్మరాజా! తపస్సునుండి లెమ్ము, నీవు దేనినిగూర్చి తపస్సుచేయుచుంటివో అది యటులే యగును. ఈ కుండమే రెండవమణికర్ణిక యని పిలువబడును. ఇందు స్నానముచేసినవారి పాపములన్నియు నశించి పుత్రపౌత్రులుగలిగి వర్ధిల్లుదురు. సంగమేశ్వరసేవకై యిందు స్నానముచేసి పోవుదురని యమధర్మరాజునకు వరంబిచ్చి యాకుండమునకు పశ్చిమభాగమునందు ఆదిముక్తీశ్వరు నామంబున వెలసెను.

శ్లో॥ ఇతి రవితనయః కృపాళుచేతాః స్వజనస్వర్గసుఖప్రదం చకార। నగరం జలజాసనాదిరమ్యం స తత స్తత్వవిచార తత్పరోఽభూత్. ౨౨

భూతదయాళుడగు ధర్మరాజు తనలోకముననున్న వారికి స్వర్గలోకసుఖమును గలిగించు నగరమును నిర్మించి యందు తత్వవిచారపరుడై యుండె.

ఇతి శ్రీస్కాందే మహాపురాణే సనత్కుమారసంహితాయా ముపరిభాగే కాళేశ్వరఖండే ద్వితీయాధ్యాయస్సమాప్తః.

స్కాందమహాపురాణమందలి కాళేశ్వర ఖండమున ద్వితీయాధ్యాయము ముగిసెను.

తృతీయాధ్యాయ ప్రారంభః

సూత ఉవాచ = సూతుడు చెప్పుచున్నాడు.

శ్లో॥ కుండస్య పశ్చిమే భాగే యోజనత్రితయాంతరే
మంత్రికూటఇతిఖ్యాతో మునీనా మాశ్రమో మహాన్. ౧
తపోధననివాసత్వా త్సర్వర్త్రుభిరలంకృతః
తత్రోద్భవా ద్విజన్మానో భవేయు ర్వేదపారగాః. ౨
మునీనా మత్రి కూటత్వాత్ మంత్రికూటఇతిశ్రుతః.

తా॥ ఈ యమకుండమునకు పడమటిదిశయందు మూడామడలోపల మంత్రికూటమను మున్యాశ్రమము గలదు. మంత్రివేత్తలగు మునుల కది నివాసమగుటచే మంత్రికూట

మని పేరు వచ్చినది. తపోధనులుండుటచే సర్వర్తువు ల
నుండును. అటజనించిన బ్రాహ్మణులు వేదపారగులగుదు

శ్లో॥ తత్రైవ గౌతమశ్శ్రేష్ఠః శుచి ర్భార్గవగోత్రజః
మంత్రకూటాశ్రమే రమ్యే నానావృక్షోపశోభితే.
భార్యయాఽహల్యయా సార్థం పర్ణశాలాం సమాశ్రితః
రరాజ తస్యాం సమునిః పురందర ఇవాపరః.

తా॥ భార్గవగోత్రమున జన్మించిన గౌతమమహర్షి భార్యయగు నహల్యతో మంత్రకూటాశ్రమమందలి పర్ణశాలయందు దేవేంద్రునిబోలె సకలసుఖములొందు వసింపుచుండెను.

శ్లో॥ కదాచి త్క్షామకాలేతు సంప్రాప్తే మునయ స్తదా
క్షుత్తృడ్భ్యాం పీడితా స్సర్వే గౌతమం శరణం గతాః.
సోపి తా న్వీక్ష్య మునిరాట్ సర్వభూతదయాపరః
స నిర్మాయ యవ స్తంభం తపసామర్థ్యత స్తదా.
తస్మా త్సంపాద్య మృష్టాన్నం తేభ్యోఽదాచ్చ నిరంతర
గతే బహుతిథే కాలే మునయోఽసూయయావృతాః.
అనేన తారయిష్యామః సంసారా ద్దుఃఖసాగరాత్
ఇతి సంచింత్య తే సర్వే గౌతమస్యాశ్రమాంతికే.
దీనా మకల్పయ ద్ధేనుం క్షుధార్తాం యవసన్నిధౌ.

తా॥ పూర్వమొకప్పుడు గొప్పక్షామము సంభవించ
ఆకలిదప్పులచే పీడింపబడి మునులందరు గౌతముని శరణుబొ

రి. దయాళుఁడగు నతడు వారినిజూచి జాలినొంది తనతప
ప్సామర్థ్యమువలన నొక వరిస్తంబమును సృష్టిచేసి దానివలన
ధాన్యము మొదలగు సర్వపదార్థములతో నాకలిగొన్న యా
మునీంద్రులకన్నమిడి యాకలిదప్పులడంచి కాపాడుచుండెను.
కొంతకాలము జరిగినతరువాత అసూయాయావృతులయి వారు
అహా! ఈ గౌతముండా? మనలను సంసారమునుండి యన్నమిడి
తరింపఁజేయువాడు. ఈతని నెటులయిన నవమానించవలెనని
దుర్బుద్ధిగలిగి ఆవరిమొక్కలను మేయుటకై, యాకలి గొని
నదైయున్న యొక యావునుగల్పించి యాచేనుమీదికితోలిరి.

శ్లో॥ సంవీక్ష్య గౌతమ స్తాంచ కుశాగ్రం సందధే తదా
పాతయామాస గవి తత్ పపాతచ మమార సా.
రురోద గౌతమో వీక్ష్య మునిసంఘ మువాచ సః
కథం హత్యాం తరిష్యామి కథయంతు మునీశ్వరాః. ౧౦

తా॥ అపుడాగౌతముడు వరిపైరును మేయుచున్న యా
యావునుజూచి దానిమీద యొక దర్భకఱ్ఱతో విసరివేసెను.
అంతమాత్రముచేతనే మాయాకల్పితమగు నాయావు క్రింద
బడి చనిపోయెను. ఆతడు మిగుల దుఃఖించి మునీంద్రులారా!
ఈ గోహత్యాపాపమునుండి నేనెట్లు విముక్తుఁడనగుదును. దయ
చేసి చెప్పుడని వారిని బ్రార్థించెను.

శ్లో॥ సూత ఉవాచ=
ఆనేష్యసి హరాద్గంగాం మేనకేనాప్యుపాయతః
తస్మాత్పాపా న్మునిశ్రేష్ఠ ముచ్యతే నాత్రసంశయః. ౧౧

తా॥ ఓ గౌతమమహర్షీ ! యేయుపాయముచేత
యీశ్వరుని దగ్గరనుండి గంగను సింధుభూమికి తీసికొనివ
నచో గోహత్యాపాపము నశించునని వారనిరి. అంత,

శ్లో॥ గౌతమో ఖిన్నహృదయః త్ర్యంబకస్య పురం యయౌ
తత్ర స తత్ర మునిరాట్ తపశ్చక్రే సుదుష్కరం ౧౨
ఆవిరాసీన్మహాదేవః కోటిసూర్య సమప్రభః
పద్మనేత్ర శ్చతుర్బాహు స్సర్వాభరణ భూషితః॥ ౧౩
నందికేశ్వర మారూఢః పార్వత్యాసహితఃప్రభుః
బ్రహ్మాదిభి స్తూయమానః ప్రదదౌ వాంఛితం మునేః।

తా॥ గౌతముఁడు దుఃఖపడుచు త్ర్యంబకమునకే
దుష్కరమగు తపస్సు శంకరునిగూర్చి చేయగా నామహానుభా
వుడు నందివాహనా రూఢుండై పార్వతితోఁగూడికొని బ్రహ్మా
దేవతలు నుతింపుచుండ నామునికిఁ బ్రత్యక్షమై యాతనియ
భీష్టము నెరవేరునటుల వరంబిచ్చెను.

శ్లో॥ గౌతమోపి మహాతేజాః భక్త్యా ప్రాహ మహేశ్వరం
గంగాయాః పతనం భూమి ర్నకించి త్సహతే విభో! ౧౪
సర్వస్యాధారభూతాయాః పాలనంకురు శంకర!
ఇతి ప్రదక్షిణం కృత్వాననామచ హరం మునిః. ౧౫
ప్రార్థిత స్తేన సర్వేశః కల్పయామాస పర్వతం
సద్యోజాతాదిభిః పంచశిఖరై స్సమలంకృతం. ౧౬
ఈశానశృంగా న్నిర్గత్య యజ్ఞాంగస్యచ మూలతః
ప్రవాహో నిర్యయౌ భీమో గాంగేయో వేగవత్తరః. ౧౭

ఆవర్తనసహస్రైస్తు భ్రామయ న్పర్వతాం స్తరూన్
ప్రచ్ఛాద్య వీచిభిః ఫేనైః సగపట్టణభూతలం. ౧౯

జవేన భంజయ న్వాయుం వృషద్భి ర్దివ మంధయన్
గుణై స్తు మూకయన్ శ్రోత్రూ న్నాశా బధిరయ న్దిశః. ౨౦

మరుదేశే తతేదేశే చాంభాంసిచ విపూరయన్
పాతయ న్పర్వతా న్పర్వా న్వృక్షా నుత్పాట్య నిర్యయౌ.

తా॥ అంత నా గౌతముడు పరమేశ్వరా! భూమి నీప్రవాహవేగమును సహించునట్లనుగ్రహింపుమన శివుండు సద్యోజాత వామదేవ అఘోర తత్పురుష ఈశాన్యములను నయిదు శిఖరములచే శోభిల్లు పర్వతాకారమును వహింప, ఈశానశృంగమునుండి గంగాప్రవాహము మహావేగమున బయలుదేరి చెట్లను గుట్టలను పెల్లగించుచు మరుదేశములం దిసుక దిబ్బల పెట్టుచు దశదిశలు పిక్కటిల్లునటుల ధ్వనించుచు బయలుదేరెను.

శ్లో॥ 1 ప్రార్థితః పర్వతాకారః ప్రభంగస్సంబభూవహ॥
2 పర్వతః పంచశిఖరః సద్యోజాతాదిభిః క్రమాత్. ౨౧
3 మరుపృష్ఠాని చాంభాంసి పూరయ న్నికటై ర్హ్రదాన్
తే దేశా స్తే జనపదా స్తే శైలా స్తేపి చాశ్రమాః. ౨౩

పుణ్యా గోదావరీ యేషాం మధ్యేయాతి సరిద్వరా
అగ్నిం ప్రాప్య యథా సద్యస్తూలరాశి ర్వినశ్యతి, ౨౪

తథాగంగాం సకృత్ప్రాప్య పాపరాశి ర్వినశ్యతి
యథోపజీవికా ధేనుః దేవానాం కామదా స్మృతా,
తథైవ ప్రాణినాం గంగా సర్వకామఫలప్రదా

తా॥ ఏ యే దేశములు పల్లెలు గుట్టలు ఆశ్రమ
గోదావరీతీరమున గలవో అవియన్నియు పవిత్రములై
అగ్నియందు దూదివలె గోదావరీస్నానమున సర్వపాప
నశించును. దేవతలకు కామధేనువువలె జనులకు గంగ
కామముల నిచ్చుచున్నది.

శ్లో॥ దర్శనా త్స్పర్శనా త్పానా త్తథా గంగేతికీర్తనాత్
పాపాత్మానోఽపి పురుషా దేవై ర్గచ్ఛంతి తృప్యతాం
యేఽసమర్థా నపశ్యంతి గంగాం పుణ్యవతీం శుభాం
పంగవ స్తేపి జాత్యంధాః పశవః పరికీర్తితాః.
పూర్వేవయసి కర్మాణి కృత్వా పాపాని యే నరాః
పశ్చా ద్గంగాం నిషేవంతే తేపి యాంతి పరాంగతిం.
మనోవాక్కాయజై ర్గ్రస్తాః పాపై ర్బహువిధైరపి
గంగాదర్శనలాభాచ్చ నరాః పుణ్యా ననంశయః.

తా॥ గంగను తాకుటవలన, చూచుటవలన, స్మరి
వలననూ పాపాత్ములైన పురుషులుగూడ దేవతలతో స
లగుదురు. అటుల గంగను స్పృశించనిచో గ్రుడ్డివారు
వారు నగుదురు. ఎట్టి పాపాత్ములైనను గంగాస్నానమ
పుణ్యాత్ములగుదురు.

తృతీయాధ్యాయః

తతః స్వవృత్త మేవంతు వృత్తం తస్య మహాత్మనః
గౌతమోపి మహాతేజాః కృతకార్యో మహామతిః. 30

భార్యయాఽహల్యయాసార్థం పూజాం చక్రే యథావిధి
తయాసహా మునిశ్రేష్ఠః ఆయయౌ వీతకల్మషః. 31

తా॥ గౌతమమహర్షి తనభార్యయయిన యహల్యతో కూడ గంగను విధిగ పూజించి పాపరహితుఁడై తిరిగివెళ్లెను.

శ్లో॥ ఋషేః పూజాం గృహీత్వాచ భూమ్యాకాశస్థలాంతికే
ఆదిముక్తీశ్వరం శృత్వా స్థితం కుండస్య పశ్చిమే. 32
నిజరూప మవష్టభ్య దర్శనార్థం సమాగతా
మధ్యేకోటీశ్వరా స్సమ్యక్ పూజయిత్వాచ గౌతమీ. 33
తస్మాచ్చ నిర్గతా దేవాః కృతానుజ్ఞా యయౌ ముదా
ఉత్తరాభిముఖీ భూత్వా భైరవస్యాజ్ఞయా పునః. 34
ప్రాఙ్ముఖీచ తతో గంగాప్రణీతా సంగమావధి.
మహాఘోషం సమాకర్ణ్య దర్శనార్థం సమాగతం
మునిసంఘ మువాచేదం గౌతమీ పాపనాశనీ. 35

తా॥ గౌతమియు దక్షిణకాశియందాదిముక్తేశ్వరుఁడున్నాడని విని తద్దర్శనార్థమై నిజరూపముతో బయలుదేరి ఉత్తరాభిముఖయై యందున్న సప్తకోటీశ్వరస్వామిని పూజించి భైరవాజ్ఞచే తిరిగి తూర్పుగ ప్రణీతాసంగమపర్యంతము తన మహాధ్వనిని చూడవచ్చిన, ఋషులతో నిటులఁ బలికెను.

మణికర్ణేజలే స్నాత్వా దుర్గేశం సంగమేశ్వరం
పరిదక్షిణత్రియం కృత్వా సోమవారేఽభిషేచనం. ౩౭

నైవేద్యంచ విశేషేణ సంగమేశ్వరసన్నిధా
స్నానం కృత్వా యథాశక్తి బ్రాహ్మణాన్భోజయేత్సుధీః

సంవత్సరాభిషేకంచ కృత్వాజ్యేనశుత్రీతీరక్తైః
అభిషేకోద్భవం గవ్యం స్వయం భుంజీత భార్యయా. ౩౯

ఉదరేసంభవాన్దోషాన్నిహ్యాస్య జనయేత్సుతాః
నమోనమస్సంగమనాయకాయ నమోనమోహైమవ
తీశ్వరాయ। నమోనమః కారణకారణాయ నమోనమో
భక్తజనప్రియాయ॥
ఇత్యుక్త్వాచ నమస్కృత్వా గౌతమీంలోకపావనీం. ౪౦

తా॥ ఓమునులారా! మణికర్ణికయందు స్నానముచేసి దుర్గేశ సంగమేశ్వరులను బూజించవలయు. ఇటులే సంగమేశ్వర సన్నిధియందు స్నానముచేసి శక్తికొలది బ్రాహ్మణులకన్న మిడవలయు. ఒకవత్సరము రుద్రముతో ఘృతాభిషేకముచేసి భార్యతోగూడ నాయభిషేక సంజనితమగు గవ్యమును దినిన ఉదరమునందలి సర్వదోషములు నశించి సంతానము గలుగును. సంగమేశ్వరు స్తోత్రముచేయవలయునని వారితోఁ జెప్పి తానుగూడ సంగమేశ్వరుని బూజించి దక్షిణాభిముఖుడై వెళ్లెను.

శ్లో॥ సంగమేశంతు సంపూజ్య పుత్రసిద్ధిప్రదాయకం
దక్షిణాభిముఖీభూత్వా వ్యాసాద్యైః పూజితా సతీ. ౪౧
ప్రాఙ్ముఖీచ తతోభూత్వా సప్తధా సాగరం యయౌ.

తా॥ ఆగంగ వ్యాసాదిమహర్షులచే పూజింపబడి అట నుండి తూర్పుగబోయి యేడుపాయలై సముద్రమును గలిసెను.

శ్లో॥ శంభోర్మస్తకనిర్గతా సురనదీ విశ్వంభరాపాదనీ
గంగాసాగరగామినీచ మునినా చాఽహల్యయా పూజితా
ఏతత్పట్టణ భూమణీ కృతతనుశ్చాంభోనిధిం సంగతా
జహ్నోః కన్యకయా వివాద మకరో ల్లోకత్రయేసాభిధా.

తా॥ పరమపవిత్రమైన భాగీరథి శివుని శిరస్సునుండి బయలుదేరి గౌతమమహర్షి చేతను, అహల్యచేతను పూజింపబడి దక్షిణకాశిమీదుగా జని యేడుపాయలై సముద్రమున కేగెను. జహ్నుమహర్షికుమార్తెయగు గంగకును, గౌతముని కుమార్తె యగు గౌతమికిని వివాద జరిగినది. అది ముందు వచింపబడును.

ఇతి శ్రీస్కాందే మహాపురాణే సనత్కుమారసంహితాయా ముపరిభాగే కాళేశ్వరఖండే తృతీయాధ్యాయస్సమాప్తః.

స్కాందమహాపురాణమందలి కాళేశ్వరఖండమున
మూడవయధ్యాయము ముగిసెను.

చతుర్థోఽధ్యాయ ప్రారంభః

ఋషయ ఊచుః.

శ్లో॥ భగిన్యోః లోకపావన్యో ర్గాద్యయో ర్జలరూపిణ్యోః
కిమర్థ మాసీ త్సంవాదః సూత! యోగి న్వదస్వ నః.

సూత ఉవాచ.—

శ్లో॥ కదాచి త్సత్యలోకేతు గౌతమీ జహ్నుకన్యయోః
సంవాద స్తుములో జాత స్సరోజాసన సన్నిధౌ. ౨

శ్లో॥ మూర్తిమత్యో ర్మహానద్యోః గౌతమీ జహ్నుకన్యయోః
సభాయాః బ్రహ్మణోహ్యగ్రపార్శ్వయో ర్నిషసాదతుః. ౩

తా॥ ఓ సూతమహర్షీ? లోకపావనులును సోదరీ మణులును జలరూపులునగు గంగా గౌతముల కెందుకు వివాద కలిగినది? అని శౌనకాదు లడుగ సూతు డిటుల బల్కెను.

తా॥ ఓ మునులారా! వినుండు సత్యలోకమున బ్రహ్మదేవుని సన్నిధియందే గౌతమికిని జాహ్నవికిని గొప్ప సంవాదము జరిగినది. అదెట్లన,

ఒకనాడు బ్రహ్మదేవునిముందు యిరుపార్శ్వములందు గంగా గౌతము లిద్ద ఱాకారమును ధరించి కూర్చుండిరి.

శ్లో॥ రణయన్మహతీం వీణాం నారదః కలహప్రియః
ఆగత్యాహ చ తే దృష్ట్వా ప్రశశంస సవిస్తరం. ౪
యువయో స్తీర్థరాజాయై పావనాయై న మోనమః
ఇత్యుక్త్వాపరరామాథ నారదో హరసన్నిభః. ౫

తా॥ అచటికి కలహాశనుడగు నారదమహర్షి — తన మహతి యను వీణను వాయించుచువచ్చి గంగా గౌతములను జూచి మీ యిరువురిలో తీర్థరాజునకు నమస్కారమని యూరకుండెను.

శ్లో॥ జగాద జాహ్నవీ శృత్వా తీర్థరాజాస్మి నారద!
తథాస్త్వితి వచశ్శృత్వా గర్వయుక్తా బభూవచ. ౬

శృత్వా తద్వచనం కృద్ధా గౌతమీ లోకపావనీ
నదీనాంచ సురాణాంచ సర్వస్త్రీణాంచ మధ్యగా. ౭

అహమేవాహమేవాస్మీత్యువాచాహం శిరోమణిః.

తా॥ నారదునివచనమును విని గంగ ఓ మునీంద్రా! నీ వన్నది సత్యము, నేనే తీర్థరాజును, నాకన్న నింకెవ్వరధికులని వచింప గౌతమికి కోపమునవచ్చి గంగా! నీవుకాదుసుమా! నేనే యధికురాలను, నేనే తీర్థరాజును, నేనే యందరిలో శిరోమణిని అని వచించెను.

శ్లో॥ కథం త్వం గౌతమీ మత్తస్త్వధికేతి బభాణ సా. ౮

తా॥ ఓ గౌతమీ! నీవు నాకంటె నెటులగొప్పదానవు? అని గంగ గౌతమిని నడిగెను.

గౌతమ్యువాచ = గౌతమి యిటుల వచించెను.

శ్లో॥ అహంహి ఋషికన్యాస్మి రాజకన్యాసి జాహ్నవి!
ఆద్యాతు గౌతమీ గంగా ద్వితీయా జాహ్నవీ తథా

సర్వవేదమయ స్స్నాతో గౌతమో మత్పితా ప్రభుః
శుచి ర్విప్ర శ్శుచికరః వర్ణానాం బ్రాహ్మణో గురుః. ౯

మయాచ సర్వత శ్శంభు ర్వర్తతేచ త్వయా క్వచిత్
ఆద్యా సమధికా చాహం మత్సమానా కథంభవేః. ౧౦

అపమో రహమేవాద్యా మునిసత్తమవంశజా
శివలింగాన్యనేకాని మయి సంతి నహి త్వయి. ౧౧

విష్ణు స్సదాశివో బ్రహ్మ మత్స్వరూపేణ వర్తతే
మత్తుల్యా త్వం కథం గంగే! ఇత్యుక్త్వా విరరామ సా. ౧౨

తా॥ గంగ! నేను ఋషికన్యకను, నీవు రాజకన్యవు, కావున నేను మొదటిదానిని, నీవు రెండవదానివి, సర్వవేదవిదుఁడై బ్రాహ్మణోత్తముఁడైన గౌతమ మహర్షి నాతండ్రి, సర్వవర్ణములకు బ్రాహ్మణుడే గురువుకదా? ఇంతియగాక, నాయందంతటను ననేక మహిమలుగల్గ శివలింగములు గలవు. నీయందొ నొకచోటనే శివలింగమహిమ గలదు. త్రిమూర్తులు నారూపమున నుందురు. కావున నీవు నాతో సమానురాలవెట్లగుదునని గౌతమి గంగతోఁ బలికెను.

జాహ్నవ్యువాచ = గంగ యిటులఁ బలికెను.

శ్లో॥ మయి శంభు ర్మహాప్రీతః పురా సర్వోత్తమాం పురీం
కాశీం ప్రకల్ప్య విశ్వేశః మత్తటే సంస్థిత స్సదా. ౧౩

ఇహ పంచత్వమాప్తేభ్యః కైవల్యం ప్రదదాత్యసౌ
ప్రవక్ష్యామిత్యహంసంచ ద్వా శుచీ బ్రహ్మవాదినా. ౧౪

తా॥ గౌతమీ! నాయందు సర్వేశ్వరుని కెక్కువప్రేమ. అందువలననే విశ్వేశ్వరుఁడు సర్వోత్తమమగు కాశీపురమును నాతీరమునందుకట్టెని వసించుచు!నాయందు స్నానముచేసినంతనే మానవులకుఁగైవల్యమును స్వర్గలోకమును నొసంగుచున్నాఁడు. ఇందున కొకయితిహాసము గలదు వచించెద వినుము.

శ్లో॥ వేదాగమజ్ఞౌ సుగుణౌ విఖ్యాతౌ పరయోగినౌ
లోకాంశ్చసంచరంతౌ తౌ జగ్మతు ర్బ్రహ్మవాదినౌ. ౧౬

కైలాసం పర్వత శ్రేష్ఠం నిత్యానంద సుఖాకరం
తన్మధ్యే నగరం దివ్యం అనంతమమృతాహ్వాయం. ౧౭

నిగమం నిత్యఫలదం అనంతసుఖదం మహత్
సర్వం హిరణ్మయం దివ్యం నానాచిత్రపరిచ్ఛదం. ౧౮

దివ్యరత్నమయై శ్శుభ్రైః ప్రాకారై ర్గోపురై ర్యుతం
వివస్వత్కోటిసంకాశం నానాసౌఖ్యసముజ్జ్వలం. ౧౯

చంద్రకాంతమయై ర్దివ్యై ర్విమానై ర్బహుభి ర్యుతం
నానారత్నవిచిత్రాఢ్యై స్సరోభి ర్బహుభి ర్యుతం. ౧౯

రత్నముక్తామయై ర్గుచ్ఛై స్తోరణైః పరివేష్టితం
ఫలై రానమ్య శాఖాద్యైః పాదపైః పరిశోభితం. ౨౦

నానాపక్షిమృగాకీర్ణైః దేవవృక్షైశ్చ శోభితం
పద్మకల్హారయుక్తాభి ర్వాపీభి రుపశోభితం. ౨౧

సుధాకరసహస్రాభైః పురుషై స్సమలంకృతం

తా॥ బ్రహ్మవాదులును, సకలశాస్త్రవిదులును, నగు నిరువురు యోగీశ్వరులు సమస్తలోకములను దిరుగుచు సర్వ సుఖములకు నాలయమై నిత్యానందము నొసంగు కైలాసపర్వతమునకు వెల్లిరి. అందొక దివ్యమగు పురంబును గాంచిరి. దాని నామము అమృతము, బంగారుతో గట్టబడినది. అనేక చిత్రములు రత్నప్రాకారములు గోపురములు చంద్రకాంతమయములైన విమానములు పలువిధములగు రత్నములు తాపినసరస్సులు ముత్యాలచే రత్నాలచే నొప్పారు తోరణములు ఫలభారమునఁ క్రిందికి వంగినవృక్షములు పద్మశోభితములగు వాపికలు పక్షులు మృగములు వేయిచంద్రులను ధిక్కరించు కాంతిగలిగిన పురుషులుగూడ నందు సంచరించుచుందురు.

శ్లో॥ సర్వే చతుర్భుజా స్సర్వే శుద్ధా శ్శంశితవిగ్రహాః. ౨౨
శూలఖడ్గధరా స్సర్వే త్రిలోకేశాఽస్త్రపాణినః
అనురంజంతి దేవేశం భక్త్యాఽమృతరసేనచ. ౨౩
ప్రతపద్యుత్సహస్రాంశు కోటితుల్యసమప్రభాః
దివ్యచందనలిప్తాంగా స్సర్వాభరణభూషితాః. ౨౪
పుండరీకేక్షణా స్తత్ర యోషిత శ్శ్రీసమా శ్శుభాః
ఆరూఢయౌవనా స్సర్వే నార్యశ్చ పురుషర్షభాః. ౨౫
మోదంతే పరమే వ్యోమ్ని శాశ్వతప్రభుకింకరాః
అనిశం ప్రీతిభి ర్దేవాన ర్తయంతి నమంతివై. ౨౬

తా॥ అచటనుండిన మానవులు నాలుగుభుజములుగలిగి శూలాద్యాయధములను ధరించి చందనభూషణాదులచే నలంకృతులై భక్తితో మహేశ్వరుని సేవించుచుందురు. యువతులసాధారణసౌందర్యము గలిగియుందురు. ప్రీతితో దేవతలు వారిని నమస్కరింతురు.

శ్లో॥ తన్మధ్యే తం పురం దివ్యం మణిప్రాకారసంయుతం
మణితోరణసంయుక్తం చతుర్ద్వారసమన్వితం. ౨౭
మాతృభి ర్వృషభేనాపి శక్త్యష్టకసమన్వితం
అష్టసిద్ధై రష్టపాలైః పరితః పరిరక్షితం ౨౮
వినాయకకుమారాభ్యాం ప్రమథైశ్చాపి రక్షితం
దివ్యశస్త్రాస్త్రసంపన్నై ర్ద్వారపాలై స్సురక్షితం. ౨౯
మధ్యేమణిమయం సౌధం సహస్రస్తంభసంయుతం
నానారత్నవితానాది చిత్రరాజి సుఖావహం
దివ్యచందన కర్పూరకుంకుమాదివిశోభితం. ౩౦
దివ్యాప్సరోగణై శ్శుభ్రై స్సేవితం సతతం శుభం
మధ్యే సింహాసనం రమ్యం సుధర్మాద్యై స్సురై ర్యుతం.

తా॥ ఆ పురమధ్యమందొక చిన్న పురము గలదు. మణిమయములగు ప్రాకారములును, తోరణములును, నాలుగు ద్వారములును, గలవు. మాతృదేవతలు - వృషభేశ్వరుఁడు - అష్టశక్తులు-అష్టసిద్ధులు-అష్టదిక్పాలకులు - వినాయక-కుమారస్వాములు - శస్త్రపాణులగు ద్వారపాలకులు నాపురమును గాపాడుచుం

ఆ నగరమధ్యమున మణినిర్మితమగు నొక మేడ గల
అది వేయి స్తంభములతోడను రత్నపుచాందినీలతోడను, అప్స
గణములతోడను సేవించబడుచుండును.

దానిమధ్యయందు నొకసింహాసనము గలదు.

శ్లో॥ దేవత్రియసమాయుక్తం మధ్యేష్టదళపంకజం
కర్ణికాయాం న్యసే త్పూర్వో వహ్ని స్తత్రప్రతిష్ఠితః
జ్వాలామాలాభి రర్థ్యాభి ర్విద్యుద్దామాదికాంతిభిః
తస్మి న్నివిష్ట మాత్మాన మీశ్వరం జగతఃప్రభుం.
శ్వేతాంభోరుహసంకాశం ఇందీవరనిభేక్షణం
సంపూర్ణచంద్రప్రతిమస్మితవక్త్రం దయాపరం.
మహోరస్కం ప్రేక్షణీయం దీర్ఘబాహుచతుష్టయం.
కోటిసూర్యప్రతీకాశంకిరీటేన విరాజితం
దివ్యచందనలిప్తాంగం దివ్యచిత్రాంబరావృతం.
కేయూరహారకటకనూపురాద్యై రలంకృతం
కందర్పకోటిలావణ్యం జగన్మోహన విగ్రహం.
సమానాతిశయాభావ రూపౌదార్యగుణాన్వితం
అనంతాదిత్యసంకాశాం పశ్యంతీం పరమేశ్వరం.
సర్వలక్షణ సంపన్నాం కోమలావయవోజ్వలాం.

తా॥ ఆసింహాసన మధ్యమం దష్టదళపద్మము గల
అందలి కర్ణికయందు జ్వాలామాలలతో బ్రజ్వరిల్లుచు మెరు
కాంతుల ధిక్కరించు నగ్ని గలదు. అందు శుభ్రశరీరుఁడు

ర్భుజుడు కోటిమన్మథ సుందరాకారుఁడు అనంత కళ్యాణగుణా
కరుడు నగు సర్వేశ్వరుండు గలండు. అతని నెడబాయక యనంత
సూర్యకాంతిగలిగి సర్వలక్షణ సంపన్నురాలగు శక్తి యుండును.

శ్లో॥ ఉద్యత్కోటి సహస్రాంశు సహస్రానల తేజసా. ౩౯
ప్రకాశయంతీ మభితః దివ్యవస్త్రవిభూషితాం
అత్యంత నీలకుటిలకచభారవిరాజితాం. ౪౦
అనేక దివ్యాభరణాం దివ్యమాల్యోపశోభితాం
పద్మపత్రవిశాలాక్షీం సర్వభూత దయాపరాం. ౪౧
చందనేన విలిప్తాంగీం మహేశస్యాపి మోహినీం
తప్తజాంబూనదప్రఖ్యాం సర్వలోకైక సుందరీం. ౪౨
వినోదయంతీం తాంబూలచర్వణాది విభూషితైః
ఏవంవిధాం పరాం దేవీం పశ్యంతం పరమేశ్వరం. ౪౩
ధూపైశ్చ బహుభి ర్దీపైః నైవేద్యైశ్చ విరాజితాం
బహ్వీభిః ప్రీతియుక్తాభి రప్సరోభిస్తు సేవితం. ౪౪
ఛత్రైశ్చ చామరై ర్యుక్తం సురస్త్రీనర్తకై ర్యుతం
దేవదేవం జగన్నాథం సర్వజ్ఞం పరమేశ్వరం. ౪౫
ప్రదక్షిణత్రయం కృత్వా వవందాతే చ యోగినౌ

తా॥ సర్వభూతములందు దయగలిగి తల్లిదండ్రులై
వెలయు నాయుమామహేశ్వరులను ధూపదీపనైవేద్యములతో
డను, ఛత్రచామరాందోళికాదులతోడను, పూజించి మూడు
ప్రదక్షిణములుచేసి ఆ యోగీశ్వరు లిరువురు నమస్కరించిరి.

శ్లో॥ ప్రశంసతు ర్మహాత్మానం వేదైశ్చ సుమనోహరైః
ఈశాన స్సర్వవిద్యానాం భూతానా మీశ్వరో విభుః.
ఆపరమో ర్మూర్తయే భూయా ద్బ్రహ్మవిష్ణ్వాదిసేవితః
స్వర్ణవర్ణః స్వర్ణపతిః పశూనాం పతి రీశ్వరః.
ఉమాపతి ర్దదాత్యగ్రిం పూర్ణం బ్రహ్మసుఖం స్థిరం
కైలాసస్యోత్తమే శృంగే శంకరస్య శివాలయే.
మోదంతే దేవతా స్తస్య శివసంకల్పమస్తు నో
విశ్వం భూతం వర్తమానం భవిష్యచ్చిత్ర మస్తి యత్.
తత్సర్వం స్వర్ణవ ద్రుద్రి స్తస్మై రుద్రాయ తే నమః.

తా॥ మఱియు వేదోక్తులచేత పలువిధముల నుతించి
ఓ పరమేశ్వరా! నీవు హిరణ్మయుడవు సర్వవిద్యాధిపతివి, స
భూతాధిపతివి, పూర్ణ బ్రహ్మపదము నొసంగువాడవు, కైలా
పర్వతమునందలి యుత్తరశిఖరమున, శంకరా! యే యాల
మునందు దేవత లానందమున మెలంగుదురో అట్టిస్థలము
మమ్ము చేర్చుము. సర్వజగత్స్వరూపుడవగు నీకు నమస్కారమ

శ్లో॥ ఏవం స్తుత్వా మహాత్మాన మాజ్ఞాం ప్రాప్య శివస్య చ
నిష్క్రాంతౌ యోగినౌ పీఠే హ్యాసీనం శివనందనం.
నమతుః స్త్రిః పరిక్రమ్య దివ్యౌ తౌ బ్రహ్మవాదినౌ
సర్వజ్ఞం సుముఖం శాంతం కుమారం పర్యపృచ్ఛతాం.

తా॥ ఈవిధముగ శివుని నుతించి శివాజ్ఞనొంది య
నుండి బయలుదేరి కుమారస్వామిదగ్గరకు వచ్చి యథా
పూజించి నమస్కరించి యొకప్రశ్న నడిగిరి.

చతుర్థోధ్యాయః

శ్లో॥ అత్ర స్థితానాం సర్వేషాం సారూప్యం కథమాగతం
వద షణ్ముఖ! సర్వజ్ఞ! దయాసింధో! శివపావన! ౫౩

తా॥ ఓ కుమారస్వామీ! ఇచ్చటగల సమస్త జంతువులకు సారూప్య మెటులవచ్చినదో వచింపుము.

షణ్ముఖః:—
సర్వేపి జంతవః కాశ్యాం మృతాశ్చాత్రాగతా ఇమే
దేవేనానంతభోగేన శంకరేణ మహాత్మనా. ౫౪
కాశీప్రభావో నిర్ణేయః నసమర్థోస్మి యోగినో
ఇత్యుక్త్వాపరరామాసౌ నమస్కృత్యాచ జగ్మతుః. ౫౫

తా॥ కాశీనగరమున జంతువులన్నియు మృతినొంది మహనీయుఁడగు శంకరుని రూపముతోఁడ తిరిగి యిచటికి వచ్చును. ఓ యోగీంద్రులారా! కాశీప్రభావమును నిర్ణయింప శంకరుఁడుతప్ప నేను సమర్థుఁడనుకాను* అని కుమారస్వామి విరమించెను.

శ్లో॥ తపశ్చ యోగం నిందంతౌ కులం జన్మవిధిం పరం
కాశ్యాం మరణ మాకాంక్ష్య వపుస్త్యక్త్వా ప్రభావతః.
సారూప్యం జగ్మతు స్సద్యః పరమానంద మాప్లుతౌ.

శ్లో॥ కాశ్యామవశ్యం త్యజతాం శరీరం శరీరిణాంనాస్తిపునశ్శరీరం
యద్యస్తి కంఠేగరళం లలాటేవిలోచనంచంద్రకళాచమౌళౌ
శృతి॥ సితాసితే సరితే సంగతే యేవై తన్వాం విసృజంతి
ధీరాస్తే జనాసో అమృతత్వం భజంతీతి.

శ్లో॥ తపోమార్గై స్తపోభిశ్చ చాలయంతోఽపి పర్వతా
పఠంతు వేదశాస్త్రాణి యజంతు మఖకోటిభిః
అటంతు సర్వతీర్థాని వినయంతు సుకర్మభిః.
నతరంతి నరాః కాశ్యాం మణికర్ణ మృతిం వినా
పంచక్రోశ పరిమాణాయాం కాశ్యా మేవం నసంశయః
మమా స్తేచేతి తద్భాగ్యం మత్సమానా కథం భవేః.

తా॥ అంత నాయోగీంద్రులు తాముచేసిన తపస్సును యోగమును, కులమును, తమ జన్మమును, దైవమును దూరుచు తపఃపరిభావమున కాశియందు శరీరమును త్యజించి శివసారూప్యమునొంది యానందసాగరమున నిమగ్నులైరి.

ఓ మహర్షులారా! కాశీయందే శరీరమును త్యజించవలయు. అటువదలినవారికి తిరిగి శరీరములేదు. అనగా జన్మ లేదని భావము. ఉన్నచో, కంఠమున విషమును లలాటమున వహ్నియు, శిరస్సున చంద్రకళయుగల రూపము వచ్చును. (అనగా శివసారూప్యముగలుగునని భావము) వేదముకూడ దీనినే ధ్రువపరచుచున్నది.

తపస్సునొనర్చి పర్వతముల చలింపజేయు సామర్థ్యము కలిగినను, వేదశాస్త్రములు చదివినను, యాగములొనర్చినను, సర్వతీర్థముల గ్రుంకులిడినను మానవులు కాశీయందు మరణించిన గాని తరింపఁజాలరు. పంచక్రోశపరిమాణముగల కాశీమునమే ముక్తినొసంగును.

కావున నోగోదావరీ! నీవు నాతోఁ సమానురాల వెట్లగుదువు? అని గంగ గోదావరితోఁ బలికెను.

ఇతి శ్రీస్కాందే మహాపురాణే సనత్కుమారసంహితాయా ముపరిభాగే కాళేశ్వరఖండే చతుర్థోధ్యాయ స్సమాప్తః.

స్కాంద మహాపురాణమునందలి కాళేశ్వరఖండమున నాల్గవ యధ్యాయము ముగిసెను.

పంచమోధ్యాయ ప్రారంభః

సూత ఉవాచ.

శ్లో॥ జాహ్నవీవచనం శృత్వా గౌతమీ లజ్జితా తదా
తప శ్చచార దేవేశం లోకేశం శంకరం ప్రతి. ౧

తత్ర తేజ స్సముత్పన్నం ప్రళయార్కసమప్రభం
త త్తేజసా జగద్దగ్ధం దృష్ట్వా లోకా భయార్దితాః. ౨

శంకరం శరణం జగ్ముః సర్వభూతదయాపరం
రక్షస్వ దేవదేవేశ జగదానందకారక. ౩

ఇతి విజ్ఞాపితోఽధీశ శ్శివస్స్మిత ముఖాంబుజః

తా॥ సూతుఁడు శౌనకాదులతో నిటులఁ బలికెను.

ఓ మునీంద్రులారా! జాహ్నవిపలికిన పలుకులను విని గోదావరి లజ్జపడినదై శంకరునిగురించి తపంబుచేసెను. ఆగౌతమి చేయు ఘోరతపంబుననుండి ప్రళయకాలమందలి సూర్య

తేజస్సును ధిక్కరించు నొక తేజోగ్ని జనించి లోకంబులదహింప నారభించగా నందరు భయంబునొంది శంకరుని శరణువేడిరి. శివుండు వారిస్తోత్రములకలరి మందస్మితముఖారవిందుండై గౌతమిని చూడదలచి పరివారముతో బ్రయాణమయ్యెను.

శ్లో॥ గౌతమీం ద్రష్టుకామోథ సబలః ప్రియయా హరః
దివ్యస్యందనమారుహ్య నందికేశ్వర సంయుతః. ౪
సశివో భైరవైర్యుక్తః మాతృభిః పరివారితః
తతో భేరీమృదంగాద్యైః పణవానకగోముఖైః. ౫
నానావాద్యైస్సమాయుక్తః సురస్త్రీనర్తనైస్సహ. ౬
ఛత్రైశ్చ చామరైర్యుక్తస్తతో గంధర్వనాయకైః
దివ్యైర్హయైర్గజైశ్చైవ రథైః కాంచననిర్మితైః. ౭
మహిషోష్ట్రమహాసింహద్వీపిభిః కృతవాహనైః
ఖడ్గశూలధనుఃపాశ పట్టతోమరశక్తిభిః. ౮
అనేకయోగిభిస్సిద్ధైః మునిభిః పరిసేవితైః
వినాయకకుమారాభ్యాం ప్రమథైః పరివారితః. ౯
కోటిసూర్యప్రతీకాశో బ్రహ్మవిష్ణ్వాదిసేవితః
దివ్యాయుధసమోపేతః చంద్రమౌళి స్త్రిలోచనః. ౧౦
వరదాభయహస్తాది దివ్యాభరణ భూషితః
గౌతమీప్రీతయేచేశః ప్రసన్నోభూ న్మహేశ్వరః. ౧౧

తా॥ శివుండు నందికేశ్వరవాహనాధిరూఢుండై, వినాయక కుమారులతోడను, ప్రమథగణములతోడను, దివ్యా

యుధాభరణములతోఁడను, కూడికొని, అప్సరసలు ముందర నాడుచుండ, ననేకవాద్యములు మ్రోగుచుండ, గంధర్వులు నుతించుచుండ పలువిధములగు వాహనములనెక్కి యోగులు-భైరవులు మాతృదేవతలు మొదలగువారు వెంబడించుచుండ, బ్రహ్మ విష్ణ్వాదిదేవతలచే సేవింపఁబడుచు గౌతమీ ప్రీతి కొరకు నాయువతిముందట సాక్షాత్కరించెను.

శ్లో॥ గోదావరి! మహాభాగే! ప్రసన్నోస్మి తవామలే!
కిమర్థం తపసా క్లేశః యత్తే కామం దదామ్యహం. ౧౨
మమాపి తవ భేదశ్చ నాస్త్యద్యే! సరిదాత్మకే!

తా॥ ఓ గోదావరీ! నే ప్రసన్నుఁడనై తిని. నీకింకేల యీతపః క్లేశము! నాకును నీకును భేదములేదు. నీవేవరమును గోరుకొనుదువో? కోరుకొనుము యిచ్చెదనని మహేశ్వరుఁడు పలికెను.

శ్లో॥ దేవదేవవచః శ్రుత్వా గౌతమీ హృష్టమానసా. ౧౩
ప్రణమ్య పాదయో ర్భక్త్యా దండవచ్ఛంకరస్యచ
భక్త్యాచపురత స్థిత్వా కృతాంజలిపుటా తదా. ౧౪
సర్వలోకమహేశానం స్తోతుం సముపచక్రమే

తా॥ గౌతమి శివునివాక్యంబుల విని సంతసించి సాష్టాంగ దండప్రణామం బాచరించి దోసిలొగ్గి యతని నీక్రిందివిధమున నుతింప నారంభించెను.

శ్లో॥ దేవదేవ! జగన్నాథ! భగవన్! భవ! ఈశ్వర
త్వద్దర్శనా త్కృతార్థోస్మి సకలానందకారక! ౧౫

అగమ్యః సర్వభూతానాం మనంతమహిమా విభో!
నిత్య స్సర్వగత స్థాణుః చిత్స్వరూపీ జనార్దన ౧౬
త్వదాజ్ఞయా జగత్సర్వం వేదా యజ్ఞా మహర్షయః
పంచభూతాశ్చ సూర్యశ్చ చంద్రశ్శాంతికరో మహాన్.
యోగిన స్సనకాద్యాశ్చ రాక్షసాః పన్నగేశ్వరాః
భవంతి శశ్వ జ్జీవంతి విలయం యాంతి శంకర! ౧౮
త్వం సర్వదేవదేవేశ! జగదానందకారక!
యన్మయా వర్ణ్యసే దేవ! ముగ్ధయా జడరూపయా. ౧౯
దేవాఅపి నజానంతి త్వద్భావం కించి దీశ్వర!
బ్రహ్మవిష్ణ్వాది దేవానాం తత్తదైశ్వర్యదాయక! ౨౦
యోగినాం యోగద స్త్వం హి సర్వేషాం సర్వకామదః
సర్వదః ప్రమథానాంచ భక్తవత్సలభావతః. ౨౧

తా॥ ఓ ఈశ్వర! నీదర్శనమువలన నేకృతార్థురాలనైతిని. సర్వభూతములకగమ్యుఁడవు సర్వలోకముల కానందప్రదుడవు. సర్వవ్యాపకుడవు, పంచభూతములు-సూర్యచంద్రాది దేవతలు, రాక్షసులు, నీయాజ్ఞచే సర్వమును పుట్టుచు గిట్టుచున్నవి. కాని, నీవు మాత్రము జననమరణములు లేకయుండు మహనీయుడవు. బ్రహ్మవిష్ణ్వాది దేవతలకైశ్వర్యమునొసంగిననీవు జడరూపురాలనగు నాచేనుతింపబడుచు ప్రసన్నుడవైతివి. నీభావము నెవరును కొంచెమునైననెఱుంగ జాలరు. భక్తవాత్సల్యమున నెల్లరకు సమస్తమనోరథముల నెరవేర్చుమహనీయుఁడవు నీవే మహాత్మా!

శ్లో॥ ముక్తీశ స్సర్వభూతానాం మత్తటే దర్శనాద్విభో!
ముక్తిం దదాత్వంజసాచ ఏతావ ద్వాంఛితం మమ
మమాపి జహ్నుకన్యాయా స్సంవాదోఽభూ న్మహేశ్వర!
తస్యాః గర్వ పరీహారం కురుష్వ పరమేశ్వర! ౨౩

శృతి॥యద్బ్రాహ్మణాశ్చాబ్రాహ్మణాశ్చప్రశ్చామేయాతాం
బ్రాహ్మణోయాధిభూయాదితి॥
ఇత్యుక్త్వోపరతా శంభోః కృతాంజలిపుటా స్థితా॥ ౨౪

తా॥ సర్వేశ్వర! నాతీరమునయున్న ముక్తీశ్వరునిదర్శనము వలననే సర్వభూతములకు ముక్తిగలుగునటుల వరంబిమ్ము. అటులవరంబిచ్చి నాకును జాహ్నవికిని జరిగినవివాదమందు గర్వించిన జాహ్నవిగర్వపరిహార మొనర్చుము. నీవు బ్రాహ్మణ పక్షపాతివని శృతి చెప్పుచున్నది. అని దోసిలొగ్గి శంకరుని యెదుటసరిసముముగ నిలువబడెను.

శ్లో॥ గౌతమీవచనం శృత్వా శివ స్స్మేరముఖాంబుజః
ప్రోవాచ మధురం వాక్యం సర్వజంతుహితాత్మకం. ౨౫

తా॥ గౌతమీవచనమువిని స్మితాననుఁడై యీశ్వరుఁడు సర్వజంతుహితకరమును మధురమును నగు నొక వాక్యమును పలికెను.

ఈశ్వరఉవాచ:
గోదావరి! యథాభీష్టం తథా భవతు మే వరాత్
ఇత్యుక్త్వా ముక్తినాథోఽపి తత్రైవా యామ్యే మనోరమే. ౨౬

తా॥ గోదావరీ! నీవడిగినటుల వరంబిచ్చితినని వచి
శివుండు ముక్తినాథునకు దక్షిణాదిశయందు వెలసెను.

శ్లో॥ ఏవంస్థితం విధ్వనలార్కలోచనం శివాసమేతం రవిసూ
పట్టణే। గోదావరీయామ్యత టేఽఘనాశనే శ్రీముక్తినా
సతతం నమామి॥

తా॥ యమపట్టణమున గోదావరికిదక్షిణతీరమునపార
తో వెలసినముక్తీశ్వరుని నిరంతరము నమస్కరించుదును.

ఇతి శ్రీస్కాందే సనత్కుమారసంహితాయా ముపరి
భాగే కాళేశ్వరఖండే పంచమోధ్యాయ
స్సమాప్తః.

స్కాందమహాపురాణమునందలి సనత్కుమారసంహితలో
కాళేశ్వరఖండమున యయిదవయధ్యాయము ముగిసెను.

షష్ఠోధ్యాయ ప్రారంభః.

సూత ఉవాచ :

శ్లో॥ ముక్తీశ్వరో మహాదేవో లోకాధీశో గణాన్సరాన్
నియుజ్య శిబికే తత్ర తదాహ మునికన్యకాం.
